# మేం మనుష్యులం

యస్.పి. పార్వతీశం



ఆ రోజు ఆదివారం. సాయంకాలం సరదాగా సరోజినీదేవి పార్కుకు వెళ్ళాను. ఒంటరిగా ఉన్న సిమెంటు బెంచీ వెతకంటే నిజమైన ప్రజా సేవకుల్లే రన్నట్టు దర్జాగా మెప వెనక్కి వాల్చుకుని నా పైపే చూస్తాంని. "జీవమున్న మనిషి తన శీలలే వయసునిపించును" అనే నారాయణ రెడ్డి సరాలమాట చటుక్కున గుర్తొచ్చింది. ఆ వెనకనే ఆరుద్ర, దాశరథి, విశ్వనాథ, శ్రీశ్రీ - ఇలా ఆధునిక మహాకవులందరూ మనో వీధిలో మార్చింగ్ చేశారు ఒక బెటాలియన్ లాగా. అబ్బో నాకూ చాలా తెలుసే అనుకుంటూ సిమెంటు బెంచీమీద కూర్చున్నాను వెళ్ళి.

ఆ ప్రక్కనే మరో ప్రజాసేవకుని ఉరఫ్ సిమెంటు బెంచీ తెల్లని శరీరాన్ని ఆసరాగా చేసుకుని ఒక ఇద్దరు మహిళలు ఉల్లాసంగా కబుర్లు చెప్పు కుంటున్నారు.

ఒకామెది చిన్నబొట్టు. జార్జిట్ చీర - చిన్నది లాగావెలిగిస్తున్నది. రెండో ఆమెది పెద్ద బొట్టు పట్టుచీర - నడివయస్కురాలిగా ఉంది.

"చూశావా పిన్నిగారూ మా వారి వరస. కొత్తచీర కొనుక్కు రావటానికి క్కూడా వారికి తీరిక లేదు. ఇంటికొచ్చినప్పుడు వారిగూ జాడిద్దామనుకుంటాము. కాని అదేం చిత్రమో వారి ఎదట పడేసరికి ఏమి మాట్లాడలేక పోతాను తీయని మాటల్తో మరిపించేస్తారు. తీరా వారు మళ్ళీ బజారెళ్ళేసరికి తెలివొస్తుందని నా అనుభవం సంగతి. అందుకే అన్నది శోభికృతులో కోడూరి కౌసల్యాదేవి "ఎంత సునాయాసంగా మరిపించి మత్తెక్కించేస్తారీ పురుషులు; వాళ్ళ మాటలకు, చిరునగవులకె మైమరచిపోయే యీ ఆడవాళ్ళ నెలా సృష్టించాడో దేవుడు; బహుశా అతడుకూడా మగవాడు గనకేనేమో" అని

"అంతేనమ్మా అంతే- అసలు మనం యీ మాయదారి మగవాళ్ళనుంచి ఏదీ ఆశించకూడదు. ముఖ్యంగా నాపాలసీ అంతేనమ్మా. పెర్ఫార్మెన్స్ ఆఫ్ డ్యూటీ వితౌట్ డిజైర్ కావాలంటుంది భగవద్గీత. అలాంటి ఉన్నతాదర్శాలు లేకపోతే మన జీవితమూ నాగరికత - అన్నీ విలువ పోగొట్టుకుంటాయి.

అసలు వేస్ట్‌లాండ్‌లో ఇలియట్ ఏమన్నాడో తెలుసా? "విలువపోయిన జీవితం ఒకరాటక మవుతుంది. విలువపోయిన నాగరికత ఒకబూటక మవుతుంది. రెండూపోయిన లోకం ఒక ఎడారి" అన్నాడు." అంటూ పిన్నిగారు ఆపేసరికి

మళ్ళీ కొత్తచీర కోరుకున్న అమ్మాయి అందుకుంది. ఇంక ఉండవండి. నిజమే. అసలు విలువ అనేది ఎలా పోతుందంటారు? మనమేమో ఏదో తెలివితక్కువగా వాళ్ళఎదట గబగబా వాగేస్తాం. అన్నీనివి వాళ్ళేమో తెలివిగా 'ఆఫీసులో ఓవర్ వర్కు. తీరికలేదు' అని కష్టంగా చెప్పితప్పించుకుంటారు. అందుకే అన్నాడు బెర్ట్రాండ్ రస్సెల్ "తెలివిహీనులు బల్ల గుద్దిచెప్తారు. తెలివైనవారు నోరు మెదపరు. ఇదే ప్రపంచానికి కష్టం" అని అంటూ?

ఇద్దరి మాటలూ వింటున్న నాకు మతి పోయింది. అసాధ్యులేనే అనుకున్నాను. అసలు మనదేశంలో చదువు, పాండిత్యం ఇత్యాదులు తరుగటానికి కారణం వీళ్ళే. ఎందుకంటే దేశంలోని చదువు పాండిత్యం యావత్తు కూడగట్టుకుని కనుగొంటి యీ ఇద్దరుగా రూపెత్తినాయి. అని అనుకున్నాను ముక్కుపూడి కొకును కొద్దిగా మార్చిపై చేసి. రేపే వీళ్ళను మా ఊరి రచయితల సంఘంలో చేర్చుకోవాలని నిశ్చయించుకున్నాను.

ఇంతలో మళ్ళీ వాళ్ళమాటలు


చిన్నమ్మాయి మొదలు పెట్టింది. "తెలివొంటి సొమ్ము సాలెగొర య్యా అన్నారందుకే పిన్నిగారు. తెలివి తక్కువ అతలెక్కువ; తెలివితక్కువ మగాడు చెప్పే పనుల గిల్లితే ఏడుస్తాడు; ది క్లవర్ ఎవర్ ఎవర్-ఇట్ నెవర్ బి సిరియస్ టు హూమ్ ఎవర్ అని ఇలాంటి ప్రావెర్బులు. కొత్తవను ఎందుకు పుటాయంటారు? మనకోసమే. అందుకే నేను ఎక్సర్సైజ్ టు బి వైజ్ అనే దొకటి ప్రాక్టీస్ చేస్తున్నాను. ఐ వాంట్ టు డామినేట్ ది మెన్." అంటూ.

పెద్ద వయసు పిన్నిగారు కనిపించకుండా ముఖం చిట్లించింది. "మీ కేమ్మా యవ్వనంలో ఉన్నారు. ఎన్ని గంతులైనా వేస్తారు ఎంత ఎత్తులైనా ఎగురుతారు కాన్ని వింగితే బాధపడతారేమో తెలియదు గాని. ఏమోనమ్మా నకుమాత్రం ఏ కోరికలూ లేవు. అయినా నడివయస్సు కూడా దాటుతున్న నా కెందుకు లేనిపైన ఆశయాలు? అందుకే నడివయస్సుల నిఘంటువు అనే ఎస్సేలో అంటాడు బుచ్చిబాబు "కుస్తీలో ఉస్తాదు కావాలన్న కోర్కెపోయింది. సర్కస్ పిట్టు నా వల్లకాదు. వేణువు వాయిస్తుంటే ఊగ్గబట్టి నోరు సంకటపుతుంది. విడిచేస్తాను. గారడీకి వంకితాను. గోదావరిలో ఈ ఒడ్డునుంచి ఆ ఒడ్డుకి యీదను. శారీరకంగా శక్తులు కుంటుబడతాయి. అందుకని అలాంటి ఆదర్శాలు వదులుకున్నాను. మానసికంగా పురోగమించి కోరిన వాటిని సాధించగలనా గోదావరి యీదలేకపోవచ్చు. కాని ఒడ్డున పాకేస్కుని. ఆకాశంలో నరించె పిల్లమేఘాల ఒయ్యారానికి మురిసి ఆనంద శిఖరం అందుకొని. సృష్టిరహస్యం క్షణం తెలుసుకొని. అనంతంలో ఐక్యం కాగలనా? ప్రయత్నిస్తాను" అని.

ఆ కోవకే చెందిన థోరియోగూడా అలాగే అంటాడు: "చందమామను చేరుకునే నిమిత్తమై వంతెన వేద్దామని యువకుడు పోగుచేసిన ఇటుక ఇసుక,కర్ర, కంపలతో నడివయస్కుడు పాకేసుకుంటాడు" అని.

అందాకా ఎందుకు? ఆ ప్కారీ వైల్డ్ ఏమన్నాడు? "మనం ముసలాళ్ళం అవటంలో లేదు విషాదం, యింకా యువకులుగా ఉండటానికి చేసేయత్నంలో ఉంది విషాదం అన్నాడు.

కాశీపన ప్రదర్శనలో జార్జిట్ చీర కొనుగొంగికి ఎదురొచ్చినంత పనైంది. "పాడు కాశీపన్లు. పనుయాపికి గుర్తురావు" అని గొణుక్కుంది. ఎలాగో తేరుకుని తానూ మొదలెట్టింది



# మేం మనుషులం

"చూడండి పిచ్చిగాడు జీవితం ఒక నడిచే నీడ అన్నాడు షేక్స్పియర్. షేక్స్పియరంతటివాడు జీవితాన్ని అంతగొప్పగా, ఊహాతీతంగా నియమేమేట్లుగా వర్ణించాడు కాబట్టి అసలు మానవజీవితానికి ఒక విలువంటూ ఏర్పడ్డది. అలాంటి జీవితం అమూల్యమైనది కావటానికి నడివయస్సే మంచి అవకాశం

ఏమిటో పిచ్చిగారికేమి అర్థంకాలేదు అదివ్వ దాని మిడిమిడి జ్ఞానం.

పిచ్చిగారిమీద నాకైతే పాపభూతి కల్గింది. కాని విగ్రహించుకొని గమ్మున కూర్చొని వింటున్నాను.

ఊతవ పిచ్చిగా రువక్రమించాడు.

"ఉం మరేమనుకున్నా' నడివయస్సు ప్రాముఖ్యం. ప్రభావం సామాన్యమైనదా. షేక్స్పియర్ వాల్మీకి రస్సెల్ మొదలైన మహాకవులంతా నడివయస్సులో గొప్ప రచనలు చేశారు

ఆం షేక్స్పియరంటే గుర్తొచ్చింది. క్రైమ్ అనే దాని ఎంతచక్కగా, ఎంతగొప్పగా వ్రాశాడు "ఇన్ ది డార్క్ అండ్ కాక్వర్డ్ ఎ బిన్స్ అఫ్ క్రైమ్ అంటాడొకచోట. ఆ ప్రేకలోని డెప్త్ అఫ్ మీనింగ్ ఎంతో చూశావా భావగాంభీర్యమే కాదు. అలంకార పోషణలో మాత్రం షేక్స్పియర్ తక్కువవాడనా 'అనందంతో వారు తమటోపీలను పైకెగరేశారు అందమైన కొమ్మల మీద వ్రేలాడేసినట్లు." అంటూ అద్భుతంగా ఉత్ప్రేక్షిస్తాడొకచోట."

అపోజిషన్ పార్టీ నడుం కట్టిందిక.


"ఆఁ ఏమిటండీ పెద్దవారు మీరుకూడాను అలా మాట్లాడుతారు' మన వాల్మీకి మాత్రం తక్కువ తిన్నాడా గాలికి చెట్లు కదలుతున్నా వాటి వెనుక కొండలు నృత్యం చేస్తున్నట్లుగా ఉన్నాయంటాడు రామాయణంలో ఒకచోట అది మాత్రం సామాన్యమైన వర్ణనా"

వాళ్ళ ఎగ్జిబిషన్ అఫ్ క్వొటేషన్స్ చూస్తుంటే వాళ్ళకు నా ఎప్రిషియేషన్ అందజేద్దా మనిపించింది. కాని తాలివేసింది ఆ దగ్గరలో ఉన్న మరో కొంతమంది అవివాళ్ళ ఏడుస్తారేమోనని.

భమిడిపాటి కామేశ్వరరావుగారి ఒక పాత్ర ఏమంటుంది 'నన్ను మెచ్చుకోలేదని కాదురా నా యేడుపు వాణ్ణి - మనవాణ్ణి మెచ్చుకుంటున్నారన్నదే నా యేడుపు" అని.

అందుకే అన్నాడు ఫ్రెంచి ఫిలాసఫర్ లాబ్రూయరీ 'మనకు సంభవించేవి రెండురకాల అసూయలు ఒకటి మనకు పట్టిన దురదృష్టం. రెండోది ఎదుటివాడికి పట్టిన అదృష్టం.

ఆ అమ్మాయి వాల్మీకిని ప్రశంసించే సరికి పెద్ద బొట్టు ఆ పిడను సహజంగా కొంత సంతోషమే కలిగించి. కాని పైకి కన్పించనీలేదు. నేను



ఎన్నికల సూర్యోదయం

ఫొటో: వి. యస్. నాగి, హైదరాబాద్.

# వాసంత విశేషాలు

వాసంత విశేషాలను
వనరమ వర్ణిస్తున్నది
కూ, కుహూ మని ఒక కోకిల
ఊ కొడుతూ వింటున్నది—

చేసిందేమని అడిగిన
చేయబోవునది చెప్పే
నాయకులను గని ప్రజలిక
నవ్వుట వర్ణిస్తున్నది — వాసంత ॥

ఓటు హక్కు గలవాళ్లను
పోటీ చేస్తున్నవాళ్ల
ఎంతో కొనియాడుతున్న
వింతలు వర్ణిస్తున్నది — వాసంత ॥

కోటీశులు కొనజాలని
ఓటు విలువ తెలిసికొని
గున్నమావు లటు పూచిన
గుండెల వర్ణిస్తున్నది — వాసంత ॥

విరుల, గిరుల, ఝరుల వోలె
సరులు విరిసి వెలసి పారు
శిశిరము లేనట్టి భావి
సీమల వర్ణిస్తున్నది— వాసంత ॥

జె. బాపురెడ్డి

వాళ్ళ సంభాషణ శ్రద్ధగా, ఆసక్తితో వింటు న్నట్లు చిన్నమ్మాయి నటిస్తోంది. ఇక విజృం భించింది.

"అఫ్ కోర్స్. వాల్మీకి ఘనుడని మేమూ అన నుకోండి మీరన్నట్లు షేక్స్పియర్ భావాలూ చాలా గొప్పవే.

ఆకుపచ్చని కళ్ళ రాకాసి అసూయః నిశీధి దాటిన ఇసుక నాలిక చీకటి

ఇలా ఇలా ఆ మహాకవి ఇచ్చే నిర్వచనాలు, కనబరచే భావాలు చాలా గొప్పవి.

నా మెప్పుకోసం ఆ చిన్నమ్మాయి అలా కొటేషన్లు విడుస్తున్నదని వెంటనే గ్రహించిన పెద్దబొట్టావిడ "సిగ్గు విడి మూలుగల కన్యకూడా తన సౌందర్యాన్ని చందమామ ముందు బైట పెట్టేటప్పుడు తన దుబారాతనాన్ని బాగా చూపిస్తుంది అంటూ షేక్స్పియర్ సరళ లలిత శృంగారాన్ని చక్కగా పోషిస్తాడొక్కొక చోట' అని అర్థాంతర న్యాసంలో అంటూ అదోరకంగా చూసింది చిన్నమ్మాయివైపు. చిన్నమ్మా యెక్కడాలోచిస్తోందో గాని అది అర్థంచేసు కున్నట్లు లేదు.

ఇంతలో నాకు సిగరెట్ తాగాలనిపించింది. జేబులో చూస్తే నిండుకున్నాయి పార్కుబైట కొచ్చి హోటల్లో కాసిని కాఫీ త్రాగి, శ్వేతకాష్ఠం వెలిగించి, పీలుస్తూ ఒక పది నిమిషాల్లో పార్కులోకి వెళ్ళా.

అక్కడ కొటేషన్ల కోలాహలం భీష్మపర్వం కంటే భయంకరంగా. రసకందాయంలో నడుస్తోంది.

వాల్మీకి షేక్స్పియర్లు పైనుండి పూలవాన కురిపిస్తారేమో అనుకున్నాను. కాని ఆరోజున వాళ్ళు దేవలోక కేంద్రసాహిత్య ఎకాడమి వార్షి కోత్సవంలో బిజీగా ఉన్నారో యేమో! ఏ పూల వానా కురియలేదు. దేవదుందుభులు మ్రోగలేదు అసలాకవేళ అవన్నీ జరిగినా ఆ ఇద్దరూ పట్టించు కొనేట్టు లేరు.

"సామ్రాజ్యాలను ముద్దుతో తుడిచివేశాం అని స్త్రీ కోసం సామ్రాజ్యాలు పోగొట్టుకున్నవారి వైశాల్యములు వ్రాసే షేక్స్పియర్ రచన అమూల్యం" అంటూ ఒక ఆగ్నేయాస్త్రాన్ని చిన్నమ్మాయి విడుస్తే

ఆమె కాదలకు జోడుగా కాలకేయం నేర్పు తుంది అప్రావాసే షేక్స్పియర్ సౌందర్యవర్ణనా నైపుణ్యం అద్భుతం అంటూ ఒకవారుణాస్త్రం విడుస్తోంది పెదవయస్కురాలు.

"ఆల్ ది ఓషన్స్ కెనాట్ వాష్ మై హాండ్స్ —వాట్ ఏన్ ఎక్సలెంట్ ఎక్స్ప్రెషన్!" అనె పెర్లిన చీర విసురుకు—

గోల్డెన్ లాడ్స్ అండ్ గర్ల్స్ ఆల్ మస్ట్ యాజ్ చిమ్నీ స్వీపర్స్ కమ్ టు డస్ట్ వాట్ ఏన్ ఎమినెంట్ కొటేషన్ అంటూ పటుచీరా విడ పటాస్ పేలుడు.

ఇలా ఒకరి కొకరు కొటేషన్ల శర పరంపర లను నిర్విరామంగా, అరిలోక భయంకరంగా, అత్యద్భుతంగా విసురుకుంటున్నారు. విసుగు లేకుండా సమయం వచ్చిందే చాలనుకొని

వాళ్ళు మొత్తంమీద స్కాలర్స్ అని గుర్తిం చాను. స్రావ్ పయేట్ నైట్స్ వర్ నోబెల్ అని విశ్వసించాను.

ఇంతలో ఒక కాలు, ఒకచేయి రెండు కళ్ళూ లేని ఒక బిచ్చగాడు ధర్మంబాబూ అంటూ అటుగా వెళ్తూ పొరపాటున అక్కడే నెంమిద అంతకుముందే వీళ్ళిద్దరూ పరంతిని మొఖం కొట్టి పారేసిన అరటి పండుమీద కాలువేసి జారి క్రిందపడిపోయాడు. అప్పటివరకూ వాడు కూడబెట్టుకున్న పది ఐదు పైసల బిళ్ళలు చెల్లాచెదురుగా పార్కులోని పచ్చిగడ్డిలో ఏ మూల మూలలకో పడిపోయాయి అంతేకాదు వాడు అలా పడటంలో వాడి మురికి గుడ్డలతో యీ మధ్యల కాళ్ళమీద పడ్డాడు. "ఫీ! ల్బ రైప్ బ్రూట్" అందుకే అన్నాడొక పెద్దమనిషి

ఫైండ్ ది బ్లైండ్ అండ్ ది వీక్ యాజ్ వాటర్ డట్ డైల్యూట్స్ యువర్ కంట్రీ గ్రోగ్" అని చీదరించుకుంటూ వెళ్ళిపోయారు వాళ్ళిద్దరూ. తర్వాత నేను వెళ్ళలేవదీసి కూర్చొ బెడదామని ముందుకు పోతుంటే "ఇంజనీరు గారూ" అంటూ ఓ కాంట్రాక్టర్ నన్ను పిల్చాడు ఎక్కడినుంచో అటుగావస్తూ. డిగ్నిటీ ఆఫ్ నోబుల్ లేబర్ను డిగ్నిటీ ఆఫ్ మై జెర్లిన్ సూట్ అండ్ అఫిషియల్ పోస్ట్ అండ్ ఓన్ హేళన చే... నను వెనక్కు లాగాయి. కాని నాలోని హృదయం ఒక యాభై పైసల బిళ్ళని వాడిపై పారేసింది.

అది ఆ అభాగ్యుడు గమనించాడో లేదోగాని మరో కళ్ళున్న దొంగబిచ్చగాడు అది ఎత్తుకు పోవటం నా కళ్ళారా చూశాను. కాని ఏంలాభం! అప్పటికే మా జీపు టౌను గేటులో మైలుముందుకు పోయింది

రాత్రి ఇంట్లోకి వెళ్తుంటే వాకిట్లో బోర్డుమీద నా పేరు ప్రక్కనవున్న ఎమ్. ఎ., బి. ఇ. అనే అక్షరాలు నన్ను చూచి నవ్వాయి లోపలికి పోయేసరికి మా వాలుగెళ్ళ బాబ్జీ పక్కింటివారి కుంటిఅమ్మాయి చెవిలో ఏవో గుసగుసలాడుతూ ముసిముసిగా నవ్వుతున్నాడు

"నాన్నగారూ! మీరు ఈ పార్కులో ని పడకులు. అరెండో బిచ్చగాడు- మీరంతా మనుషులు. నేను మూపేస్తం, ఆ గుడ్డి బిచ్చగాడు దేవుళ్ళం— త్రిమూర్తులం అని అంటున్నట్టు ఉంది మా బాబ్జీ నవ్వు.


వెంటనే దాశరథి పునర్నవం లో బాల్యంఅనే శీర్షిక క్రింద వ్రాసిన గేయం గుర్తొచ్చింది.

"దుర్మార్గాలకీ దుఃఖాలకీ ఇవతలి గట్టున
తొంగి తొంగిచూస్తున్న లేత బాల్యం:
ఆలోకం ఎత్తి వెన్నెల బొట్టూలు
బ్రతుకులో చల్లదనాన్ని రెపరెప
లాడిస్తాయి.

★

దాంపత్యంలో సుఖంలేని అసమర్థుడు...ఏం చేస్తాడూ! . నిరాశ చెంది తన భార్యను సుఖపెట్ట లేక సిగ్గుతో కుమిలిపోతూ వుంటాడు. కారణం: కొందరు బాల్యంలోనే కామవాంఛలకుగురియై మితిమీరి స్త్రీసాంగత్యం చేయడంచేత, మరికొందరు వెదుత్రీ సాహవాసంచేయడంచేత. ఇంకొందరు హస్తప్రయోగాలకు అలవాటుపడివీర్యాన్ని నష్టపరచుకొని. జననేంద్రియబలం నన్నగిల్లి. వక్రతలు ఏర్పడి. నపుంసకులై దాంపత్యంలో సుఖం అనుభవించలేక దిగులుపడుతూ వుంటారు. అట్టివారి దాంపత్యంలో తిరిగి ఆనందం చిగురించడానికి పరిశుభ్ర రక్తం, వీర్యం, నరముల పటుత్వం, దేహదారుఢ్యం, ఉత్సాహం, చురుకుదనం, సమస్త అవయవములకు చక్కని బలం, ఉత్తేజనశక్తి, అమిత భోగశక్తి అవసరం. ఇవన్నీ త్వరితగతిని సమకూర్చ గల దివ్య ఔషధం కామరూపి లేహ్యం. స్వప్న స్ఖలనం, నరముల బలహీనత, అలసట, నిరుత్సాహం శీఘ్రస్ఖలనం మొదలగువాని మాన్పి పుష్కలమైన రక్తాన్ని, వీర్యాన్ని శరీరకాంతిని, నరముల పటుత్వాన్నిచ్చి తిరిగి యౌవనులుగాచేసి అపార శక్తినివ్వగల అపూర్వ ఔషధం "కామరూపి లేహ్యం" వృద్ధులు విద్యార్థులుకూడా వాడతగిన బలవర్ధక ఔషధం. వెల 1 మండలం రు. 10-00 పోస్టు ఖర్చులు రు. 3-00.





కాళ్ళలో ఆనెలకు: పాదములు నేలపైపెట్టి నడవలేక బాధపడుతూ ఆనెలకు ఎన్నో మందులు వాడి నిరాశచెందిన వారు ఈ బహిర్లేపన తైలం వాడిన ఆనెలు తిరిగి రాకుండా శాశ్వతంగా మాన్పును. వెల పోస్టుఖర్చులతో సహా రు. 6-25

భరణి అండ్ కో., 7 బొమ్మలియర్ వీధి (47 బీటు) మద్రాసు-1